BHARATH SAMACHAR DIGITAL

20, అక్టోబర్ 2025, సోమవారం భారత్ సమాచార్

పాల్వంచ ఆర్టిఏ చెక్ పోస్ట్ లో అవినీతి జరుగుతుంది: ఏసీబీ అధికారి సాంబయ్య



భారత్ సమాచార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: పాల్వంచ ఆర్టిఏ చెక్ పోస్ట్ లో అనధికారిక వసూలుకు పాల్పడుతున్నారని ఏసీబీ అధికారి సాంబయ్య వివరాలు తెలిపారు. శనివారం రాత్రి 12 గంటల నుండి ఆదివారం ఉదయం 8:30 వరకు తనిఖీలు నిర్వహించామని తెలిపారు. అనధికారికంగా వసూలు చేసిన 21 వేలకు పైగా నగదును గుర్తించామని తెలిపారు. దీనిపై వెహికల్ ఇన్స్పెక్టర్ నుండి సరైన జవాబు రాలేదని తెలియజేశారు. పూర్తిస్థాయి నివేదికను ఉన్నత స్థాయి అధికారులకు వివరిస్తామని తెలిపారు. అవినీతికి పాల్పడితే వివరాలు తెలపాలని కోరారు.

మరిన్ని కథనాలు:

> సెంట్రల్ లైటింగ్, డివైడర్ పై మొక్కలు నాటిన ఎమ్మెల్యే పాయం

© 2025 Bharath Samachar